తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజా
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
23 జులై 2025
సంపుటి : 2
సంచిక : 342
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మద్యం పేరుతో కోట్లు వెనకేసుకుంటున్నారు

- టిడిపి,జనసేన నేతలకు మద్యం దుకాణాల కేటాయింపు
- వైకాపా హయాంలో ఇలాంటి దోపిడీ జరగలేదు: భూమన

2లో



## బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

- అందుకే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోంది
- బిసిల కోసం అవసరమైతే ఎంపిలు రాజీనామా చేయాలి
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

- ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
- కంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ది చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు



హైదరాబాద్,(తరంగాలు)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం.

# పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి
- ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం



హైదరాబాద్,(తరంగాలు)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,




## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్,(తరంగాలు)తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

# ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం

- వైసిపి హయాంలో ఏరులై పారిన అక్రమ మద్యం
- నిధులు దోచుకుని...ప్రజల ప్రాణాలు మింగేశారు
- రప్పారప్పా అని బెదిరిస్తే..బెదిరే వారు లేరు
- బదిరింపు రాజకీయాలను జగన్ మానాలి
- మీడియా సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి:(తరంగాలు)

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం నిషేధిస్తామని చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చి ఏం చేశారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం మద్యం ఏరులై పారించిందని ఆరోపించారు. మద్య నిషేధం నినాదంతో అధికారంలోకి వైసీపీ వచ్చిందని.. కానీ ఆ హామీని జగన్ మర్చిపోయారని మండిపడ్డారు. అనేక మందికి నాసిరకం మద్యంతో లివర్ దెబ్బ తిని ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. ఇవాళ(మంగళవారం) ఏపీ సచివాలయంలో

## మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

- ప్రయాణికులు, సిబ్బంది దిగాక మంటలు
- అప్రమత్తం కావడంతో తప్పిన ముప్పు



మిగతా 2లో

## నాడు సాయం పొందాడు... నేడు సాయం చేసేందుకు ముందుకు వచ్చాడు



-నలుగురిని చదివించేందుకు ముందుకు వచ్చిన విదేశీ విద్య పథకం లబ్ధిదారుడు సాత్విక్

2లో

తరంగాలు
Tharangalu Daily News Paper
బుధవారం 23-7 -2025

# ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం

(మొదటి పేజీ (తరువాయి)

పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ కార్యాలయానికి అనేక మంది బాధితులు వచ్చారని.. ఇప్పుడు మద్యం కుంభకోణంలో అనేక మంది అరెస్టు అవుతున్నారని తెలిపారు. ఒకవైపు నిధులు తినేశారు.. మరోవైపు జనం ప్రాణాలు తీశారని ధ్వజమెత్తారు పవన్ కల్యాణ్.అయినా ఇంకా బెదిరింపుల ధోరణితో జగన్, వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. ఇటువంటి కాగితపు బెదిరింపులకి ఎవరూ భయపడరని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లు చాలా చూశామని హెచ్చరించారు. ఎన్నో పోరాటాలు చేసి ఇక్కడ నిలబడ్డామని... ఇంతటి ప్రజాతీ ర్పుతో అధికారంలోకి వచ్చామని ఉద్ఘాటించారు. అవినీతి, అడ్డగోలుగా వ్యవహారించి కూడా ఇంకా ఎందుకు అరుస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వారి అరుపులను పట్టించుకోదని చెప్పుకొచ్చారు. వాళ్లు రప్పా రప్పా అంటే తాము మెడలు కోయించుకోవడానికి సిద్ధంగా లేమని హెచ్చరించారు. వాళ్లు కోస్తామంటే తాము మరోవైపు నుంచి మెడ చూపిస్తామా..? అని ప్రశ్నించారు. ఇక్కడ ఎవరూ అంత తేలికగా లేరని వార్నింగ్ ఇచ్చారు పవన్ కల్యాణ్.

# మద్యం పేరుతో కోట్లు వెనకేసుకుంటున్నారు

తిరుపతి,జులై 22 మద్యం కుంభకోణం పేరుతో అక్రమ అరెస్టులకు కూటమీ ప్రభుత్వం పాల్పడుతొందని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు మీదా ఏ సెక్షన్ లు అయితే పెట్టారో వాటినే వైసిపి నేతలపై పెడుతున్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మద్యం స్కాం ఎక్కడ బయట పడుతుందనే భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం సూమారు 4 వేల మద్యం షాపులను టీడీపీ, జనసేన పార్టీ నేతలకు ఇచ్చారు.. నెలకు రూ. 3 వేల కోట్లను కూటమి ప్రభుత్వ బిగ్ బాస్ లకు మూడుపులు చేరుతున్నాయి.. 14 శాతం కమీషన్ పెంచి షాపుల నుంచి 8 వేల కోట్ల రూపాయలు సేకరించి మూడుపులు రూపంలో ప్రభుత్వ బిగ్ బాస్ కు చేరుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి బాటిల్ కు 10 నుంచి 20 రూపాయల వరకు అధికంగా అమ్ముకుంటూ డబ్బుల దాచుకుంటున్నాని భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. అయితే, ఏ మద్యం తాగినా ఆరోగ్యానికి హానికరమే.. ప్రభుత్వం అమ్ముతున్న రూ. 99లకే చీప్ లిక్కర్ బాటిల్ తో తీవ్రమైన అనారోగ్యాలు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే భూమన అన్నారు. రాష్ట్రంలో మద్యం ఎరులా పారుతున్న ప్రభుత్వానికి మాత్రం ఆదాయం రాలేదు.. ఆ ఆదాయన్ని బిగ్ బాస్ జేబులో వేసుకుంటున్నారు.. వైసీపీ ప్రభుత్వం హయంలో మద్యం పాలసీతో ప్రజలకు ఎంతో మేలు జరిగింది.. వైసీపీ హయంలో ఏ ఒక్క తాగుబోతు ప్రజలకు ఇబ్బంది కలిగించలేదు.. కూటమి ప్రభుత్వంలో ఏకంగా తిరుమలలోనే మద్యం తాగుతున్నారుని ఆరోపించారు. వైసీపీ హయంలో మద్యంలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు అని వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు.

# నాడు సాయం పొందాడు...

### నేడు సాయం చేసేందుకు ముందుకు వచ్చాడు

అమరావతి,ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు పేదల అభ్యున్నతికి ఉపయోగపడాలి. అప్పుడే ఆ పథకాలకు సార్థకత చేకూరుతుంది. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసింది. ఇప్పుడు ఆ పథకాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. నాడు ఆర్థిక సాయం పొందిన చేతులు.. ఇప్పుడు పేదలకు సాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును యువ వ్యాపారవేత్త సాత్విక్ మురారి కలిశారు. 2016 సంవత్సరంలో విదేశీ విద్యా పథకం కింద ఐర్లాండులో చదువుకోవడానికి నాటి టీడీపీ ప్రభుత్వం సహకరించిందని ముఖ్యమంత్రికి సాత్విక్ వివరించారు. ప్రభుత్వం అందించిన సాయంతో బిజినెస్ మేనేజ్మెంట్లో ఐర్లాండులో ఎంఎస్ విద్యను అభ్యసించానని చెప్పారు. ఆ తర్వాత అక్కడే ఉద్యోగం చేసిన తాను.. ఇప్పుడు ఐర్లాండులో వ్యాపారాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. నాడు ప్రభుత్వం నుంచి సాయం పొందిన తాను.. ఇప్పుడు విదేశాల్లో చదవాలని ఆసక్తి చూపించే పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఉద్దశంతో ఉన్నట్టు సాత్విక్ చెప్పారు. ఈ మేరకు మెరిట్ కలిగిన పేద విద్యార్థులను ఎంపిక చేసి విదేశాల్లో వారికి చేయూతనిచ్చేలా స్కాలర్ షిప్ పేరుతో ఆర్థిక సాయం అందివ్వనున్నట్టు చెప్పారు. ఈ మేరకు తాము నలుగురు పేదలకు విదేశాల్లో చదువుకునేందుకు స్కాలర్ షిప్ అందించేందుకు ముందుకు వచ్చినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సాత్విక్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. తిరిగి సమాజానికి కొంత ఇవ్వాలి అనే ఆలోచన వచ్చిన యువకుడిని ప్రశంసించారు. సీఎంను కలిసిన వారిలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు స్వామిదాస్ ఉన్నారు.

# పి-4పై ఎపిలో సర్వేకు సిద్ధం

అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పి-4 కార్యక్రమంపై ప్రత్యేక సర్వే చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 ప్రశ్నలతో సర్వే నిర్వహించడానికి సిద్ధం అవుతుంది. గ్రామ వార్డు, సచివాలయ పరిధిలో సర్వే జరగనుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు.. ఇతర ప్రాంతాల్లో ఎవరున్నారు అనే అంశంపై సర్వే చేయనున్నారు. ఎన్ని ఆస్తులు ఉన్నాయి, ప్రభుత్వం ఇస్తున్న పథకాల వివరాలపై ఆరా తీసే ఛాన్స్ ఉంది. కారు ఉందా, బైక్, టీవీ, ఫ్రిజ్, భూమి ఉన్నాయా అనే ప్రశ్నలు సర్వేలో అడగనున్నారు. అలాగే, ప్రత్యేక యాప్ సహాయంతో ఏపీ సర్కార్ సర్వే చేస్తుంది. భవిష్యత్ లో ఉద్యోగం కావాలా, బ్యాంక్ లోన్ కావాలా లేదా బిజినెస్ పెట్టుకుంటారా అంటూ ఇలా వివిధ ప్రశ్నలపై సర్వే చేయనున్నారు.

# పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు

(మొదటి పేజీ (తరువాయి)



వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ- సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు- చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷లైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు

(మొదటి పేజీ (తరువాయి)

అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు.

నోటీ-సులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్టానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు. రామచందర్ రావుకు తెలంగాణ చీప్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీ-సులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీ-సుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

# విషాదం నింపిన బోనాల పండగ

### ఫుడ్ పాయిజన్‌తో ఒకరు మృతి

హైదరాబాద్,జులై 22 హైదరాబాద్ లో బోనాల పండుగ విషాదం నింపింది. ఒకే కుటుంబానికి చెందిన 8 మందికి ఫుడ్ పాయిజన్ అయ్యింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా మిగతా ఏడుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. హైదరాబాద్ ఎల్బీ నగర్ లో ఈ విషాద ఘటన జరిగింది. హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎల్బీ నగర్ లోని చింతల కుంటలోని ఓ ఫ్యామిలీ బోనాల పండుగ సందర్భంగా తెచ్చుకున్న చికెన్ , బోటి కూరను తెల్లవారు జామున తిన్నారు. దీంతో ఒకే కుటుంబంలోని 8 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో ఆర్టీసీ కండక్టర్ మృతి చెందాడు. మిగతా ఏడుగురు కుటుంబ సభ్యులు చింతల కుంటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధిత కుటుంబం తిన్న ఆహారం శాంపిల్స్ ల్యాబ్ కు పంపించారు.

# బిజెపిది బిసి వ్యతిరేక వైఖరి

హైదరాబాద్,జులై 22 బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అసాధ్యం అనడం బీజేపీ అసలు స్వరూపాన్ని బయటపె డుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బిజెపి మాట్లాడుతున్న తీరు దాని బిసి వత్యిరేకతను బయటపె ట్టిందన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో పక్క రాష్ట్రం తమిళనాడులో ఇదే విధమైన రిజర్వేషన్లు అమలు అయ్యాయి. సుప్రీంకోర్టు ఇందిరా సహానీ కేసులో స్పష్టంగా చెప్పింది రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ప్రమాణితమైన సమాచారం, ఎంపెరికల్ డేటా ఉంటే వారు రిజర్వేషన్ నిర్ణయం తీసుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసింది, కేబినెట్ ఆమోదం తీసుకుంది, శాసనసభ ఆమోదం పొందింది. గవర్నర్ ఆమోదంతో అది ఇప్పుడు ఢిల్లీలో ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రిజర్వేషన్ల కోసం రాజీనామా చేయాలి. నిజంగా బీసీల పక్షాన నిలబడాలని ఉంటే, రిజర్వేషన్లు అమలయ్యేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చూపాలి. లేకపోతే బీసీల పట్ల కుట్ర చేస్తూ ఉంటారని భావించాలని ఇప్పుడు మళ్లీ బీసీల రిజర్వేషన్లపై వక్రబుద్ధిని చూపిస్తోంది. తెలంగాణలోని అన్ని బీసీ సంఘాలు ఈ కుట్రను గమనించి రిజర్వేషన్ హక్కులను కాపాడేందుకు ముందుకు రావాలని పొన్నం పిలుపునిచ్చారు.

# మరో ఎయిరిండియా విమానానికి అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ,జులై 22 ఎయిర్ ఇండియా ఫ్లయిట్.. ఈ మాట వింటే చాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన గుర్తుకొస్తుంది. అంతే కాదు ఇటీ-వల వరసగా జరుగుతున్న విమాన ప్రమాదాలు సైతం భయాన్ని పుట్టిస్తున్నాయి. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం ఢిల్లీ ఎయిర్ పోర్టులో జరిగిన ఘటన అందర్నీ భయాందోళనలకు గురి చేసింది. పరుగులు పెట్టించింది. ఏఐ 317 నెంబర్ ఎయిర్ ఇండియా విమానం హాంగ్ కాంగ్ నుంచి ఢిల్లీకి వచ్చింది. సాయంత్రం 6 గంటల సమయంలో ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. విమానంలో ప్యాసింజర్లు కిందకు దిగారు. ఆ తర్వాత విమాన సిబ్బంది కూడా బయటకు వచ్చారు. ప్యాసింజర్లు, సిబ్బంది అలా విమానం ఖాళీ చేసి బయటకు వచ్చారో లేదో.. విమానంలో మంటలు చెలరేగాయి. విమానంలోని పవర్ బాక్సులు, పవర్ సప్లయ్ ఉండే భాగం నుంచి మంటలు వచ్చాయి. ఈ విషయాన్ని గుర్తించిన ఎయిర్ పోర్ట్ సెక్యూరిటీ, భద్రతా అధికారులు.. వెంటనే విమానంలోని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల కారణంగా విమానం కొంత భాగం డ్యామేజ్ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా స్పందించింది. ప్రయాణికులు, సిబ్బంది అంతాసురక్షితంగా ఉన్నారని తెలిపింది. విమానంలోని ఆక్సిలరీ పవర్ యూనిట్ లో మంటలు చెలరేగినట్లు గుర్తిచామంది. మంటలు చెలరేగడానికి కారణమేంటన్న దానిపై దర్యాప్తు జరుగుతోందని వెల్లడించింది. జూన్ 12న అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో దాదాపు 271 మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటన దేశపౌరులు పూర్తిగా మరువకముందే మరోసారి ఎయిర్ ఇండియా విమానంలో ప్రమాదం జరగడం ప్రయాణికుల్లో భయాందోళన రేకెత్తిస్తోంది. మొత్తానికి ఈ ఘటనలో ఎలాంటి అవాంఛనీయు, ఎయిర్ ఇండియా ఎయిర్ లైన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
బుధవారం 23-7 -2025

## రేడియో శ్రోతలకు గుర్తుండిపోయే చిత్తరంజన్

విజయవాడ,జూలై22 తన సలలిత రాగ సుధారసంతో ఓ తరాన్ని మైమరిపించిన స్వరనిధి డా. మహాభాష్యం చిత్తరంజన్. ఆయన మరణించి రెండేళ్లు అవుతోంది. అయితే పాతతరం వారికి ముఖ్యంగా రేడియో విన్న వారికి చిత్తరంజన్ చిరపరిచితుడు. ఓ రకంగా రేడియోకు ప్రాహుఖ్యం తగ్గడంతో పాటు అలాంటి వారంతా వెళ్లిపోడం వెలితిగా అనిపించింది. రేడియో వింటూ అదే మహదానందంగా మురిసి పోయిన నిన్నటి తరానికి – సరళమైన, మధురమైన లలిత సంగీతపు రుచి చూపించిన స్వరమాంత్రికుడు చిత్తరంజన్. చిత్తరంజన్ రెండేళ్ల క్రితం జూలై 21న పరపదించారు. కూర్చోలేని పరిస్థితిలో కూడా ఆయన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఎనిమిదేళ్ల ప్రాయంనుంచే అప్పటి నిజాం ఆధీనంలోని దక్కన్ రేడియోలో పాడటంనుంచి, బాలమురళీకృష్ణగారి శిష్యరికంలో ఆయనతో కచేరీల్లో పాల్గొన్న రోజుల్నుంచి, రేడియోలో చేరి తేటతేట తెలుగు పదాల సుమధుర లలిత సంగీత బాణీలతో ఆబాలగోపాలాన్ని మైమర పించిన రోజులనుండి, ఎందరెందరికో గాయనీగాయకులుగా మరోజన్మ ఇచ్చిన మహానుభావుడాయన. సంగీత కుటుంబంలో జన్మించి, లలిత సంగీతాన్నే ఊపిరిగా చేసుకొని ఇక తన గాత్ర మాధుర్యాన్ని అందించారు. నేటి విపరీత పోకడల సంగీతపు హోరులో వారి పంచిన స్వర రుచి ఎంతకమ్మనో ఈ తరానికి తెలియకపోవచ్చు. కాని ఆయన ఎన్నో ఆపాత మధురమైన బాణీలు రేడియో రోజులనాటి తరానికి సాక్షులమైన వారి చెవులలో ఇప్పటికీ గింగురుమంటాయి. చిత్తరంజన్ అంటేనే తెలుగు రేడియో అన్నంతగా ఆయన మైమరపించారు. ఓ రకంగా చెప్పాలంటే ఆధునిక సోషల్ మీడియా, టీవీలు అగ్రభాగాన ఉన్నా.. ఆనాటి రేడియో కార్యక్రమాలే ఎంతో మిన్న అన్నట్లుగా ఉండేవి. అలా అవి ప్రజాదరణ పొందడానికి చిత్తరంజన్ లాంటి వారు ఎందరో కృషి చేశారు. ఆయనకునివాళిగా తెలుగువారు గుర్తుంచుకునేందుకే ఈ ప్రయత్నం.

## ప్రకాశం జిల్లాలో ఫ్లెక్సీల గొడవ

### హరిహరవీరమల్లుపై బాలినేని ఫ్లెక్సీల తొలగింపు

ఒంగోలు,జులై 22ప్రకాశం జిల్లా ఒంగోలులో మరోసారి ఫ్లెక్సీల రగడ రచ్చకెక్కింది. డిప్యూటీ– సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా సినిమా 'హరిహర వీరమల్లు' మూవీ ఫ్లెక్సీలను తొలగించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ఫోటోలతో హరిహర వీరమల్లు ఫ్లెక్సీలు ఒంగోలులో ఏర్పాటు చేశారు. బాలినేని ఫోటోలతో ఏర్పాటు– చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ఫ్లెక్సీల తొలగింపును బాలినేని అనుచరులు తప్పుపట్టారు. మున్సిపల్ అధికారుల అనుమతి ఇవ్వటంతో వివాదం సద్దుమణిగింది. తిరిగి ఫ్లెక్సీలను బాలినేని అనుచరులు యధాస్థానంలో ఏర్పాటు చేశారు.అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీకి రాజీనామా చేసిన బాలినేని శ్రీనివాస రెడ్డి జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో బాలినేనికి పవన్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. బాలినేని జనసేనలో చేరికని గత కొంతకాలంగా టీడీపీ, జనసేన క్యాడర్ వ్యతిరేస్తోంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా జులై 24 రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా తన ఫోటోలతో వీరమల్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలను తొలగించగా.. మున్సిపల్ అధికారుల అనుమతితో తిరిగి యధాస్థానంలో ఏర్పాటు– చేశారు.

## దళిత యువకుడు సుబ్రమణ్యం హత్య కేసు

### తదుపరి విచారణకు ఎస్సీఎస్టీ కోర్టు అనుమతి


రాజమహేంద్రవరం,జులై 22 వైకాపా ప్రభుత్వ హయాంలో హత్యకు గురైన దళిత యువకుడు సుబ్రమణ్యం కేసులో కదలిక వచ్చింది. అప్పట్లో ఈ హత్య సంచలనం రేపింది. వైకాపా నేత అనంతబాబు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్న సమయంలో దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్యకు గురయ్యాడు. ఈ కేసులో తదుపరి విచారణకు రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు అనుమతి ఇచ్చింది. 90 రోజుల్లో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. 2022 మే 19న కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హతమార్చిన వైకాపా నేత అనంతబాబు.. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. హత్య తానే చేశానని అనంతబాబు అంగీకరించారని మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌కు పంపారు. తర్వాత మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు. తమకు న్యాయం చేయాలని.. ఈ హత్య కేసుపై సీబీఐ విచారణ జరిపి, అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటు–ంబం కోరింది. కూటమి ప్రభుత్వం వచ్చాక బాధిత కుటు–ంబానికి పరిహారం అందజేయడంతో పాటు– న్యాయ సలహాలకు ప్రత్యేక న్యాయవాదిగా ముప్పాళ్ల సుబ్బారావును నియమించారు.

## బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్, బిజెపిల మోకాలడ్డు

హైదరాబాద్,జులై 22(ఆర్‌ఎన్): బీసీల రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్, బీజేపీ రెండు జాతీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మంగళవారం కవిత మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును శాసనసభ, మండలిలో ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వం పంపిందని.. కానీ రిజర్వేషన్‌లకు మతం రంగు పులిమి రాష్ట్రపతి
వద్దకు కేంద్ర ప్రభుత్వం పంపలేదని ఎమ్మెల్సీ కవిత అన్నారు . తెలంగాణలో బీజేపీకి ఓట్లు– రావని తెలిసే, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రిజర్వేషన్ల బిల్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చలేమని మాట్లాడారని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలు చేస్తూ, దక్షిణాది రాష్ట్రాల్లో న్యాయపరమైన సమస్యలు అంటూ దాటవేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికి 50 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లారని.. కానీ రిజర్వేషన్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఒత్తిడి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి, 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

## జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష



న్యూఢిల్లీ,జూలై22 ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు– వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు– అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

## కురళ కాంగ్రెస్‌లో థరూర్ వివాదం

- ఆయనను దూరం పెట్టామన్న మురళీధరన్
- ఏ అధికారంతో ఈ ప్రకటన చేశారంటూ థశిథరూర్ ఎదురుదాడి



తిరువనంతపురం,జులై 22( కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ కు సొంత పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఓ రకంగా ఆయనను దూరం పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వెళ్తున్న తిరువనంతపురం ఎంపీ శశథరూర్‌కు, కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ– మాజీ అధ్యక్షుడు కె.మురళీధరన్ కు మధ్య మాటలు తూటాలు పేలుతున్నాయి. జాతీయభద్రత విషయంలో పార్టీలకు అతీతంగా స్పందించాలంటూ శశిథరూర్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మురళీధరన్ గత ఆదివారంనాడు ఘాటుగా స్పందించారు. అతన్ని పార్టీ కార్యకలాపాలకు దూరం పెడుతున్నామంటూ కాంగ్రెస్ కు చెందిన మరోనేత మురళీధరన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన క్రమంలో తాజాగా థరూర్ స్పందిస్తూ.. అలా చెప్పడానికి ఆయనకు పార్టీలో ఏ అధికారం ఉందని ప్రశ్నించారు. మురళీధరన్ వ్యాఖ్యలపై విలేకరులు ప్రశ్నించగా.. థరూర్ స్పందిస్తూ.. ఇలాంటి వాదనలు చేయడానికి వారి వద్ద ఎలాంటి ఆధారం ఉందని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు చేస్తున్నవారికి పార్టీలో ఏ అధికారం లేదంటూ మురళీధరన్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. పలువురు ఎలాంటి ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని, వాటిన్నింటికీ స్పందించాల్సిన అవసరం తనకు లేదన్నారు. వేరేవాళ్ల ప్రవర్తన గురించి తనను అడగొద్దని. తన గురించి మాత్రమే మాట్లాడతానని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రయోజనాల కంటే దేశానికే ప్రాధాన్యం ఇవ్వాలని థరూర్ పలుమార్లు ఉద్ఘాటించారు. దీనిపై మురళీధరన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శశిథరూర్ తన తీరు మార్చుకునే వరకు తిరువనంతపురంలో నిర్వహించే పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించబోమన్నారు. మాతో
కలిసి లేరు కాబట్టి.. ఆయన్ను బహిష్కరించే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు. ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని తెలిపారు. కేరళలోని యూడీఎఫ్ నేతల్లో సీఎం అభ్యర్థిగా శశిథరూర్ వైపే మొగ్గు ఉందంటూ ఓ సర్వేకు సంబంధించిన పోస్టుపైన మురళీధరన్ గతంలోనూ విరుచుకుపడ్డారు. కొచ్చిలో ఓ హైస్కూలు విద్యార్థి అడిగిన ఒక ప్రశ్నకు శశిథరూర్ సమాధానమిస్తూ, మన సాయుధ దళాలకు, మన ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం సరైనదేనని తాను నమ్మడం వల్ల అనేక మంది తనను విమర్శించారని, అయితే తన వైఖరి సరైనదేనని నమ్మి దానిపై నిలబడ్డానని చెప్పారు. రాజకీయాలు అంటేనే పోటీ– అని, తనలాంటి వాళ్లు పార్టీని గౌరవిస్తారని, అయితే జాతీయ భద్రత విషయానికి వచ్చేసరికి మనం ఇతర పార్టీలతో కలిసి పనిచేయాల్సిన అవసరం వస్తుందని అన్నారు. అలాంటి సందర్భాల్లో ఒక్కోసారి పార్టీలు దానిని అవిధేయతగా భావిస్తుంటాయని, అదే పెద్ద సమస్య అని అన్నారు. జాతీయ భద్రతకు తాను ఎప్పుడూ తొలి ప్రాధాన్యతనిస్తానని, ఏ రాజకీయ పార్టీ అయినా దేశాన్ని మెరుగుపరచాలనే కోరుకుంటు–ందని చెప్పారు. సిద్ధాంతాల పరంగా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉన్నా సురక్షితైన భారత్‌కు అవన్నీ కట్టుబడి ఉండాలన్నారు. జాతీయ ఐక్యతకు రాజకీయాలు అడ్డుకారాదని అన్నారు.

## జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

### ఆదివాసీ గూడాల్లో ఆనందం

### తమ పోరాటం ఫలించందని సంబరం



ఆదిలాబాద్,జూలై22( ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు.జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు
నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జివోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను –టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

### షీ టీమ్ ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా

# కలిసిన బీసీ నేతలు




నర్సంపేట జూలై 23 తరంగాలు: నర్సంపేటలో నూతనంగా ఏర్పాటైన షీ టీం పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన స్వాతిని బీసీ పవర్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు వరంగటి కవిత ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు మరియు అధికార ప్రతినిధి ఆబోతు రాజు యాదవ్, మచ్చికరాజు లు మాట్లాడుతూ నర్సంపేటలో ఉండబడిన ఇంజనీరింగ్ డిగ్రీ జూనియర్ కాలేజీలు, మెడికల్ కాలేజీ నర్సంపేట ఎడ్యుకేషనల్ హాబ్ గా మారుతున్న సమయంలో మహిళలు విద్యార్థులు ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవడం కోసం జిల్లా పోలీస్ శాఖ నర్సంపేటకు షీ టీం శాఖను కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# నేడు జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి




ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై22 (తరంగాలు) ఖమ్మం : ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ పిడిఎస్యు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈరోజు జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని సుందరయ్య భవనంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా ఆఫీసులో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్
ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని,గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు బంద్ నిర్వహిస్తున్నామని ఈ బంద్ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని అదేవిధంగా బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మధు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు పక్ష విద్యార్థి సంఘాల నాయకులు వరుణ్ ,వినోద్,త్రినాధ్,లోకేష్, మనోజ్,లక్ష్మీనారాయణ, అనిల్,స్టాలిన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాల్నే సుభాష్



నర్సంపేట జూలై 23 తరంగాలు: నర్సంపేట పట్టణానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ నాయకుడు బాల్నే సుభాష్ ను రైతు సంక్షేమ సేవా సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆబోతు రాజు యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం సుభాష్ కు నియామక పత్రాన్ని అందజేశారు అనంతరం ఆబోతు రాజు మాట్లాడుతూ రైతుకు సేవ చేయడానికి రైతే కావాల్సిన అవసరం లేదని రైతు బాధ రైతు కష్టం తెలిసినా ప్రతి ఒక్కరు రైతుకు వెన్నంటే ఉండి వారి బాధలు తీర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా నేటితరం యువ రైతులు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పదంలో ఉత్తరకంగా చేసే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించి పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందన్నారు వ్యవసాయానికి గోశాలలో ఉన్న గోవులను ఎకరం ఉన్న రైతుకు రెండు జాతర గోవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు అన్నం తినే ప్రతి వ్యక్తి రైతుకు రుణపడి ఉండాలన్నారు నూతన జిల్లా రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర రైతు సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు కొమ్ము ప్రేమ్ సాగర్, ఆబోతు రాజు యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర నాయకుడు మచ్చిక రాజు పాల్గొన్నారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ పథకంను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### తెలంగాణ గేట్వే ఆఫ్ శిక్షణ ఉపాధి, ద్వారా ఉపాధి అవకాశలు పొందాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, ప్రతినిధి, జులై.22, ( తరంగాలు) ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు, జిల్లా కలెక్టర్, మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో (డిఐపిసి) జిల్లా పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ, సమావేశం జరిగింది, కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (24) మందికి రూపాయలు 82.40లక్షలు,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 02 మందికి రూపాయలు 7.28 లక్షలు, మొత్తం 89.67- లక్షల రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (26) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడి రాయితీ మంజూరుచేయడంజరిగింది.తెలంగాణ ఐ పాస్ ద్వారా (12) యూనిట్లుకి, 24.29. కోట్ల పెట్టుబడితోఅనుమతులు పొందాయి, రైస్ మిల్స్ కేసముద్రం, గూడూరు,నెల్లికుదురు,మహబూబాబాద్ మరిపెడ,తొర్రూరుమండలాల్లోస్థాపించుటకుప్రతిపాదనలువచ్చాయన్నారు, పరిశ్రమల శాఖ ద్వారా రాష్ట్రంలోని యువతకు ప్రైవేట్ ఇండస్ట్రీస్లలో ఉపాధి కల్పించుటకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ ను ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం అమలు కోసం జిల్లా స్థాయి కమిటీని నియమించడంజరిగిందన్నారు, ఈ కమిటీ ద్వారా డిట్ ఆన్లైన్ ప్లాట్ఫారం గురించి యువతలో అవగాహన కల్పించి, ఉద్యోగ అవకాశాల కోసం పోర్టల్లోనమోదు చేయించాలని,యువత ఈ పథకం ద్వారా ఉపాధి అవకాశాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందాలనిఆయనసూచించారు,తెలంగాణ గేట్ వే ఆఫ్ అడాప్ట్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ పథకంలో నూతనంగా ప్రవేశ పెట్టడం జరిగిందని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు ,అనంతరం ఆయన డిట్ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ పథకం పోస్టర్ను ఆవిష్కరించారు,ఈ సమావేశంలో డీఆర్డీఆర్ మధుసూదన రాజు, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం ఎస్ శ్రీమన్నారాయణ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్, దేశీరామ్, ఎస్సి,ఈడి శ్రీనివాస్ రావు



, ఆర్టీవో జైపాల్ రెడ్డి,లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి,ఎంప్లాయిమెంట్ అధికారి రజిత, పట్టణ ప్రణాళిక అధికారి సాయిరాం, ఫ్యాక్టరీస్ వెంకటరమణ, సుభాష్ , సాయిరామ్, మహేష్, ఐటిఐ ప్రిన్సిపల్,జిల్లా పరిశ్రమల విభాగంలోని ఈడిసి మేనేజర్ మహేష్ మరియు అసిస్టెంట్ మేనేజర్ నిఖిల్ సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఏడాదిన్నరలో కొండంత చేశాం

**- గోరంత కూడా చెప్పుకోలేక పోతున్నాం**

**- సాధించిన ప్రగతికి విస్తృత ప్రచారం కల్పించాలి**

**- అప్పుడు, ఇప్పుడు ఆ పార్టీది గ్లోబల్ ప్రచారమే**

**-జిల్లా పౌరసంబంధాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

మహబూబాబాద్, ప్రతినిధి, జూలై 22 ,(తరంగాలు) ఐ.డి.ఓ.సి లోని మహబూబాబాద్ పౌరసంబంధాల శాఖ కార్యాలయం నుండి జిల్లా పౌర సంబంధా ల అధికారి పి.రాజేంద్రప్రసాద్,సిబ్బంది కె.రాముతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఏడాదిన్నర కాలంలో ఎన్నోసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ ముందుకు సాగుతున్నప్పటికీ చేసిన మంచి పనులను సవివరంగా ప్రజల్లోకి తీసుకెళ్ల లేక పోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిప్రాయ పడ్డారు. నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో చెయ్యని వాటిని చేసినట్లుగా గ్లోబల్ ప్రచారంతో ప్రజలను మభ్య పెట్టిందని, ప్రతిపక్షంలో కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసినదాన్ని కూడా పూర్తిగా చెప్పుకోలేక పోతున్నామని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఐ %డ% పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి ప్రజాసంబంధాల అధికారి జి. మల్సూర్‌తో కలిసి మంగళవారం జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం ఏడాదిన్నరలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎంతోచేసినప్పటికీ ఆశించిన రీతిలో ప్రజలకు వివరించ లేకపోతున్నామని అన్నారు. ఇచ్చిన హామీలనే గాక ఇతర అంశాలలో ప్రజప్రయోగ పనులు చేపట్టామని , 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసి దేశంలోనే ఇంత భారీ నియామకాలు చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను అగ్రపథంలో నిలిపామన్నారు. ఇవేగాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,పేదలకుసన్నబియ్యం, మహిళలకు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పెంపు,



రుణ మాఫీ, ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, డైట్ ఛార్జీలు 40 శాతం పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో చేశామన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాలలో చేయలేనిది ఏడాదిన్నరలో చేసి చూపించామన్నారు. పది సంవత్సరాలలో పేదలకు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఆలోచన కూడా చేయలేదు. ఉన్న రేషన్ కార్డులలో పేర్లు కూడా నమోదు చేయలేదు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డుల్లో పేరు నమోదు కోసం ఎదురు చూస్తున్న 15 లక్షల మంది పేదల పేర్లను రేషన్ కార్డులలో నమోదు చేశామని తెలుపుతూ, కొత్తగా 7 లక్షల రేషన్ కార్డులిచ్చాం అని వివరిస్తూ, భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాం అని తెలుపుతూ, ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్నాకూడా పేదల సంక్షేమం విషయంలో ఈ ప్రభుత్వం రాజీ పడడం లేదన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ కార్యకర్తలు సిద్ధం కండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు



మహబూబాబాద్, ప్రతినిధి, కేసముద్రం, జులై 22, (తరంగాలు)
మంగళవారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్టు విప్లవ జ్యోతి అకాల మరణానికి చింతిస్తూ,కామ్రేడ్ వి ఎస్ అచ్యుత నందన్ చిత్రపటానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ విస్తృతస్థాయి సమావేశం మొడెం వెంకటేశ్వర్లు అధ్యక్షతననిర్వహించడమైనది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన,ప్రజల పక్షాన,రైతుల పక్షాన దేశ ప్రజల పక్షాన నిరంతరం వారి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ,వారి హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక జెండా ఎర్ర జెండా సిపిఎం పార్టీ అని అన్నారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మిత్రపక్షాల ఆధ్వర్యంలో మూడవసారి అధికారంలోకి వచ్చికార్పొరేట్లకు,పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తూ సామాన్య ప్రజానీకంపై ధరల భారం మోపి,జిఎస్టి రూపంలో ప్రజాధనాన్ని దోచుకుంటుందని అన్నారు. మరి నరేంద్ర మోడీ రైతు రుణాలు గాని ప్రజలు తీసుకున్న రుణాలు మాఫీ చేశారాఅనిఅన్నారు. ప్రభుత్వాలు అధికారం రాకముందు ఒక మాట అధికారం వచ్చాక మరో మాట ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ, ఇల్లు నిర్మించుకున్న వారందరికీ తక్షణమే బిల్లులు చెల్లించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని అన్నారు. రాబోయే కాలంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను బలపరిచి వారి గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. అలాగే ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి చెట్టే బోయిన యాకయ్య
, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ సమక్షంలో సిపిఎం పార్టీలో చేరిన సందర్భంగా సిపిఎం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకమిటీసభ్యులు,కేసముద్రం మండల సిపిఎం పార్టీ నిర్మాణ బాధ్యులు ఆకుల రాజు,జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న,మండల కమిటీ సభ్యులుజల్లేజయరాజ్,కావటి నరసయ్య, వేల్పుగొండ సావిత్ర,జాటోత్ వెంకన్న,తాడబోయిన శ్రీశైలం,బొబ్బల యాకూబ్ రెడ్డి వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు, ముద్రకోల సారయ్య,జాన్పాటి జ్యోతి,బండిదర్గయ్య,గుగులోతు కేశ్య,గుండెల శారద, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలపై వృద్ధుడు

- మెన్ సమాచారంతో తక్షణం స్పందించిన రైల్వే ఎస్ఎస్ సుధీర్
- జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి
- ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి తరలింపు
- అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగింత






ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై22(తరంగాలు) ఖమ్మం :మధిర పట్టణంలో రైల్వే స్టేషన్ నుండి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో రైలు పట్టాల వద్ద నిజామాబాద్ జిల్లా కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన గొల్ల భూమయ్య 80 మానసిక స్థితి సరిగా లేక పట్టాల మధ్య ఉండగా.మధిర రైల్వే ఎస్ఎస్ సుధీర్ మధిర జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ సోపర్ల వేణుగోపాలరెడ్డికి తెలియజేయగా వెంటనే ఆర్కే ఫౌండేషన్ దోర్నాల రామకృష్ణ ,సుదర్శన్,కిరణ్,హెూంగార్డు వెంకన్న ల సహకారంతో వృద్ధుడిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం లో ఆశ్రయం కల్పించారు. సదరు వృద్ధుడి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకుతెలియజేయగా కామారెడ్డి నుండి కుమారులు హుటాహుటిన బయలుదేరి తమ తండ్రిని స్వగ్రామానికి తీసుకువెళ్లారు.అతి కష్టం మీద మూడు కిలోమీటర్లు నుండి వర్షంలో సదరు వృద్ధుడిని తీసుకొని వచ్చిన ఆర్కే ఫౌండేషన్ వారికి రైల్వే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

- ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్
- 3వ తరగతిలో ప్రవేశం కొరకు గిరిజన ఎరుకుల విద్యార్థినీ,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి





ఖమ్మం జిల్లా బ్యూరో/జూలై22(తరంగాలు) ఖమ్మం :జూలై 29 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నందు 3వ తరగతిలో ఎరుకుల జనరల్ క్యాటగిరిలో ప్రవేశం కొరకు గిరిజన విద్యార్థిని,విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 సంవత్సరానికి ఖమ్మం జిల్లాకు చెందిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో అర్హులైన గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు 3వ తరగతిలో ఎరుకల జనరల్ క్యాటగిరిలో ఒక సీటు కేటాయించడం జరిగిందని,ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకొని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జూలై 31న మధ్యాహ్నం 12 గంటలకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షతన భద్రాచలం ఆఫీసు నందు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేయి విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల రూపాయలు,గ్రామీణ ప్రాంతాల్లో లక్ష యాభై వేల రూపాయల లోపు ఉండాలని అన్నారు.దరఖాస్తుకు కుల,నివాస ధృవీకరణ పత్రం,గత సంవత్సరం చదివిన పాఠశాల స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు జత చేయాలని,ఆసక్తి గలవారు జూలై 29 సాయంత్రం ఐదు గంటల లోపు ఉప సంచాలకులు,గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం,రూమ్ నెంబర్ ఎస్ 30 సమీకృత జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నందు దరఖాస్తులను సమర్పించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవం .

మండల కేంద్రంలో పోరెత్తిన దాశరథి నినాదాలు ..!

ఆటపాటలతో సందడి చేసిన కళాకారుల బృంధాం

అంతా తానై వ్యవహరించిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుణిగంటి కమలాకర్ .

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి



చిన్న గూడూరు జులై 23 ( తరంగాలు )
మహాకవి, సాహితీ మూర్తి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, డాక్టర్ దాశరధి కష్ణమాచార్యుల శతజయంతి వేడుకలు చిన్న గూడూరు గ్రామంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారందాశరథి కష్ణమాచార్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఈ సందర్భంగా డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ దాశరథి కృష్ణమాచార్యుల జీవితం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. నిజాం అరాచకాలను చూడలేక కవిగా, ఉద్యమకారుడిగా అనేక పద్యాలు, పాటలు, కవితలతో సమాజాన్ని జాగృతం చేశారని కొనియాడారు. ఇది నచ్చని నిజాం దాశరథిని నెల్లికుదురు పోలీస్ స్టేషన్లో నిర్బంధించి వేధింపులకు గురి చేయగా అక్కడి నుంచి తప్పించుకున్న దాశరథిని మళ్లీ అరెస్ట్ చేసి నిజామాబాద్ జైలులో నిర్బంధించినట్లు గుర్తు చేశారు. దాశరథి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్, ఎంపీడీవో యాకయ్య, ఇంచార్జ్ హెచ్ఎం రెహమాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, సీపీఐ ఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్, ఆయిల్ ఫాంఅడ్వైజర్ కమిటీ మెంబర్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దొంగరి నరసయ్య, మాజీ ఎంపీటీసీ నీలం శంకరయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చట్ల రామచంద్రు, దాసరి శీను ఎల్లమ్మఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్, యూత్ మండల అధ్యక్షులు రాజు ముదిరాజ్, ఉద్యమకారుడు చిత్తారి సోమన్న, ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు కోల శ్రీను, యాదవ సంఘం అధ్యక్షులు బొల్లు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి పట్ల కిరణ్, జాగృతి జిల్లా యూత్ అధ్యక్షులు గంధసిరి వేణు, పులి నరసయ్య, భూపాల్ నాయక్ టి మండల ఇన్చార్జ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# తాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్ చేసి కల్వకుర్తిలో దొంగతనాలు



కల్వకుర్తి.జులై 21 తరంగాలు ప్రతినిధినాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కేంద్రం గాంధీనగర్ కన్యకాపరమేశ్వరి గుడి వెనకాల రాత్రి ఒకేరోజు 5 ఇండ్లలో దొంగతనం జరగడం కలకలం రేపింది. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే ఇండ్లలో చోరీజరగడం, ఎప్పుడూ ఆ వీధిలో దొంగతనం జరగలేదని మొదటిసారీ జరిగిందని, రాత్రి అందాజా 2 గంటల ప్రాంతంలో 5ఇండ్ల తాళాలు ఇరగ్గొట్టి ఇండ్లలోకి చొరబడి సుమారు 5తులాల బంగారు, కొంత వెండి, సుమారు లక్ష వరకు నగదు దోచుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్ర నిపుణులను రప్పించి వేలిముద్రలు సేకరించరు.కాలనీలోని సి.సి. కెమెరాలలో ఫుటేజీనీ పరిశీలించడంజరిగింది.కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామంటున్న కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున.

## మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఆర్థిక సాయం చేసినకాంగ్రెస్ పార్టీ నాయకులు.



తలకొండపల్లి.జులై 21 తరంగాలు ప్రతినిధి.
గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఏదుల అశోక్ నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి 3000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శెట్టి రాజశేఖర్ 2000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వజ్రం సేటు 50 కేజీల బియ్యం వారికుటుంబాన్నిపరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు
ప్రశాంత్ రెడ్డి, మిన్నాల డేవిడ్,మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కత్తి హరికిషన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,మట్ట అంజయ్య, ఏదుల మచ్చేందర్,సొప్పరి శీను,జక్కుల మల్లేష్,పవన్ వాల్మీకి,బొడ్డేపాండు, సురేష్,ఏదుల శీను,తదితరులు పాల్గొన్నారు.

# నూతన యూత్ కమిటీకి సన్మానం



నర్సంపేట జూలై 23 తరంగాలు: నర్సంపేట రూరల్ మండల బీ ఆర్ ఎస్ యూత్ కమిటీని ఇటీవల ఎన్నుకోగా మండలంలోని గురజాల గ్రామం నుండి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన గ్రామ మాజీ ఉపసర్పంచ్ మంచిక హరీష్, అధికార ప్రతినిధి భూస శ్రీశైలం యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్ మరియు యూత్ మండల ఉపాధ్యక్షునిగా ఎన్నికైన గజ్జి శ్రీరామ్ లను గురిజాల గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పుష్ప గుజ్జాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి మాట్లాడుతూ మండల పార్టీ ఎంతో నమ్మకంగా ఎన్నుకున్న మీరు పార్టీ నమ్మకత్వాన్ని నిలబెట్టి మండలంలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత పెద్దన్న పాత్ర పోషించి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి బీ.ఆర్.ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా సీటు పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్కూల్లో జాయినింగ్ కు యాజమాన్యం గ్రీన్ సిగ్నల్,

**విద్యార్థులకు అండగా నిలిచిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. దామాల సత్యనారాయణ.**



ఖమ్మం జిల్లా బ్యూరో //జూలై 22/తరంగాలు/తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో ఎస్సీ అభివృద్ధి శాఖ నుండి ప్రతి సంవత్సరం పేద దళిత ,గిరిజన విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకోవడానికి ప్రభుత్వం నుండి ఈ సంవత్సరం అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు చదువుకోవడానికి స్కూల్లో ఉండటానికి యజమాన్యం విద్యార్థులను స్కూల్ కు రానివ్వకుండా ఆపినారు ,ప్రభుత్వ బకాయిలు ఉన్నందువల్ల మేము చేర్చుకోలేము ,అని రానీయకుండా ఒక నెల నుండి విద్యార్థులను ముప్పు తిప్పలు పెడుతున్న సందర్భంలో ,తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దామల సత్యనారాయణ ఈ అంశాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఈయొక్క పేద విద్యార్థులని ఆదుకొని వారికి నయ్యం చేయాలని కోరినారు ,విద్యార్థులు ,విద్యార్థుల తల్లిదండ్రులు వారి యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తే వెంటనే వారు యజమాన్యాలకు ఫోన్ చేసి రేపు తప్పకుండా వారిని జాయిన్ చేసుకోండి అని చెప్పి గట్టిగా చెప్పడం జరిగింది ,వారు కూడా హామీ ఇచ్చినారు ,ఈ విధంగా కృషి చేసి విద్యార్థుల పట్టా అంకితభావంతో పనిచేస్తూ పనిచేస్తున్న తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,దామల సత్యనారాయణ విద్యార్థులకు అండగా నిలబడి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసిన ఫలితమే ఈరోజు విద్యార్థులు స్కూలు కు వెళ్లడానికి కారణం ,విద్యార్థులకి అండగా ఉంటానని భరోసా కల్పించారు ,ఫోన్లో యాజమాన్యంతో మాట్లాడి వెంటనే స్పందించి న డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు ,ఈ కార్యాక్రమం లో విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుంటాం



నర్సంపేట జూలై 23 తరంగాలు: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి నదిపై అక్రమంగా కడుతున్న బనకచర్ల ప్రాజెక్టును ప్రతి తెలంగాణ వాది అడ్డుకోవాలని బీ.ఆర్.ఎస్.వి నియోజకవర్గ కన్వీనర్ సదిరం వినయ్ పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంతు లు పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు యువతకు బనకచర్ల ప్రాజెక్టు పై అవగాహన కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి తెలంగాణకు చేస్తున్న అన్యాయాలను వివరించాలనే పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనకచర్ల అక్రమ ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు చీకటి ఒప్పందం చేసుకున్నారని వారి చీకటి ఒప్పందంతో తెలంగాణ ప్రజలు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాహుల్ బబ్లు, శ్రీకాంత్ వంశీ హర్ష సాయి సురేష్ తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జంగయ్య వైద్య ఖర్చులకు 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి.జులై 22 తరంగాలు ప్రతినిధి.
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం దేవునిపడకల్ గ్రామానికి చెందిన రావిచేడ్ జంగయ్య హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం. రావిచేడ్ జంగయ్య నీ పరామర్శించి డాక్టర్ తో మాట్లాడం జరిగింది. అర్థిక సహాయం గా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి తరుపున 10.000 పది వేల రూపాయలు తలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి తరుపున 5000 రూపాయలు దేవునిపడకల్ మాజీ సర్పంచ్ (అభివృద్ధి ప్రదాత) కడమోని శ్రీశైలం తరుపున 5.000 ఐదు వేయిల రూపాయలు.. మొత్తం కలిపి 20.000వేయిల రూపాయలు వారి కుటుంబ సభ్యులు వారి భార్య, కుమారుడు మల్లేష్ ఇవ్వడంజరిగింది.ఈకార్యక్రమంలోదేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం. అంబటి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు..లి

## ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,22 జులై,తరంగాలు: జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత మూడు సంవత్సరాల్లో 4668 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ద్వారా 1472 మంది రైతులు లబ్ది పొందరని,
2024-25 సంవత్సరంలో 780 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ జరిగిందని, నిర్ధేశిత లక్ష్యం మేరకు వెయ్యి ఎకరాలకు సాగు పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కనబర్చే రైతుల నుంచి త్వరితగతిన మొక్కలకు, డ్రిప్‌కు డీడీలు కట్టించాలని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన రైతుకు సబ్సిడీ అందేలా చూడాలని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ ప్రణాళిక బద్దంగా జరగాలని, కొరత సంబంధించి ఎక్కడైనా చిన్న సమస్య వచ్చిన వెంటనే సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీహెచ్ఎస్ఓ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిసి ఓ నీరజ, డిఆర్డీఓ కౌసల్యాదేవి, వ్యవసాయ, ఉద్యనవనాల శాఖల మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యా.. ఆత్మహత్యా..

- గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి
- సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం పూర్తి చేసిన వైద్యులు
- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు




గణపురం, జూలై 22 తరంగాలు:
సోమవారం మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు సమీపంలో లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తిది హత్యా ఆత్మహత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి మంగళవారం సంఘటన స్థలంలోనే పోస్టుమార్టం నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు గణపురం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు చేపల వేట కోసం గణపసముద్రంలోకి వెళ్తున్న క్రమంలో గణపురం చెరువు కట్టమీద హనుమాన్ దేవాలయం సమీపంలో చెట్ల పొదల్లో గుర్తుతెలియని సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయసు కలిగిన ఐదున్నర ఫీట్ల ఎత్తుతో ఒక పురుషుని మృతదేహం కనిపించింది వెంటనే వారు పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలోపోలీసులు చుట్టుపక్కలలో మృతదేహానికి సంబంధించిన ఆన వాళ్ళ కోసం వెతికారు. గణపురం గ్రామపంచాయతీ సిబ్బందితో ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం బాగా కుళ్ళిపోయి ఉండడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించడానికి అవకాశం లేకపోవడంతో మంగళవారం ఉదయం భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులను మృతదేహం లభ్యమైన ప్రదేశాని పిలిపించి పోస్టుమార్టం నిర్వహించారు. ఇప్పటివరకు మృతుని ఆచూకీ తెలియలేదు. ఇది హత్యా ఆత్మహత్యా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెండవ ఎస్ఐ అమూల్య పోలీసు సిబ్బంది ఉన్నారు.

## యూరియా సరిపడా ఉంది

### రైతులు ఆందోళన చెందొద్దు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





నల్లబెల్లి, 22 జులై,తరంగాలు:
జిల్లాలో సాగుచేస్తున్న పంటలకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘ సొసైటీను కలెక్టర్ సత్య శారద తనిఖీ చేసి యూరియా నిల్వలు, అమ్మకాలు, ధరలు, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించారు. నల్లబెల్లి మండలంలో రైతులు యూరియా కొరకు ఇబ్బందులు పడుతున్నారని పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా లక్ష 71 వేల 595 ఎకరాల్లో రైతులు పత్తి, మొక్కజొన్న ఇతర పంటలు వేశారని తెలిపారు. ఎకరానికి ఒక బస్తా (45 కిలో గ్రాముల) యూరియా వేయాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారని కలెక్టర్ అన్నారు.జిల్లా రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. రైతులు ముందస్తుగా యూరియా ను కొనుగోలు చేసి పంటపొలాల్లలో నిల్వ చేసుకుంటున్నారని, దానికోసం అందరు రైతులు ఒకేసారి రావడంతో కొంత ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. జిల్లా రైతులకు సరిపడా యూరియా ఆయా కేంద్రాలకు విడుతల వారీగా అందజేస్తున్నామని తెలిపారు. ప్రతీ నెల రైతులకు అవసరమున్నా యూరియా హకా, మార్క్ ఫేడ్ ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద సైతం యూరియా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు జిల్లాకు 16 వేల 865 మెట్రిక్ టన్నులు యూరియా రాగా,
11వేల 171 మెట్రిక్ టన్నులు రైతులకు అందిచామని పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి యూరియా తెప్పిస్తామని అన్నారు. యూరియా ను బ్లాక్ చేసినా, అధిక ధరలకు అమ్మినా చట్ట పరంగాకఠిన చర్యలు తీసుకుంటామన్నారు.కలెక్టర్ వెంట డిఎఓ అనురాధ, డిసి ఓ నీరజ, ఆర్డీఓ ఉమారాణి ఏవో రజిత తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బస్ స్టేషన్లలో మహాలక్ష్మి సంబరాలు నిర్వహనకు పటిష్ట ఏర్పాట్లు

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి,22 జూలై, తరంగాలు: మహాలక్ష్మి పథకంలో భాగంగా నేడు బుధవారం వరంగల్ జిల్లాలోని టీజీ ఆర్టీసీ బస్ స్టేషన్లలో సంబరాలు ఘనంగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారం ఆదేశించారు.
మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్మించుటకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారతంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2023 డిసెంబర్ 9వ తేదీ నుండి జిల్లాలో ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం విజయవంతంగా అమలవుతుందన్నారు. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించే సంబరాలకు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి ముఖ్య అతిదిగా, జిల్లాలోని ప్రజాప్రతినిధులు హాజరవుతారని కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా నర్సంపేట ఆర్టీసీ బస్ స్టేషన్లో సంబరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థులకు మహాలక్ష్మితో మహిళా సాధికారతపై ఎస్ ఎన్ ఎం క్లబ్ లో వ్యాసరచన పోటీలు, స్వయం సహాయక మహిళలచే రంగోలి కాంపిటీషన్ నిర్వహించి గెలుపొందిన వారికి జ్ఞాపికలు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్యా దేవి, వరంగల్ వన్ డిపో మేనేజర్ అర్పిత,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

ఆదిలాబాద్,జూలై22( ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు.జీవో 49ని రద్దు చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి.




# జీసీసీల అడ్డా హైదరాబాద్

హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) కంపెనీలతో పాటు గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ)కూ హైదరాబాద్ కేంద్రంగా మారుతోంది. ప్రస్తుతం దేశంలో బెంగళూరు తర్వాత హైదరాబాద్‌లోనే ఎక్కువ జీసీసీలు కొలువుదీరాయి. దేశంలో ఉన్న దాదాపు 1,700 జీసీసీల్లో 29 శాతం (487) బెంగళూరులో ఉంటే, 273 జీసీసీలతో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. అమెరికా కేంద్రంగా పనిచేసే రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ వెస్టియన్ ఒక నివేదికలో ఈ విషయం తెలిపింది.

ఢిల్లీ-ఎన్‌సీఆర్ (272), ముంబై (207), పుణె (178), చెన్నై (162) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశవ్యాప్తంగా నగరాల్లో పెరుగుతున్న మౌలిక వసతులు, నిపుణులైన ఉద్యోగులు దొరకడం, ప్రభుత్వాల ప్రోత్సాహం, ఇతర దేశాలతో పోలిస్తే తక్కువ ఖర్చులు మన దేశంలో పెద్దఎత్తున జీసీసీల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నాయి.



# సంపన్నులు తమ ఆస్తులను ఎలా పెంచుకుంటారో తెలుసా..

## సీఏ చెప్పిన ఈ సూత్రం తెలిస్తే..



భారతీయ వ్యాపారస్థుల దృక్పథంలో మార్పు వస్తోందని ఓ చార్టర్డ్ అకౌంటెంట్ చెప్పుకొచ్చారు. సరైన సమయంలో రుణాలతో వ్యాపారాలను విస్తరించుకుని కోట్లకు పడగలెత్తుతున్నారని వివరించారు. క్రమ పద్ధతిలో రుణాల సేకరణ ద్వారా భారతీయ వ్యాపారులు కొత్త మార్కెట్‌లకు విస్తరిస్తున్నారని తెలిపారు. వ్యాపారంలో దూసుకుపోవడానికి, వెనకబడటానికి మధ్య ప్రధాన అంతరం ఇదేనని వివరించారు. రుణాల విషయంలో అవగాహన లేక అనేక మంది వ్యాపారులు వెనుకబడిపోతున్నారని అన్నారు అధికశాతం వ్యాపారస్థులు తమ బిజినెస్‌ను విస్తరించలేకపోవడానికి ప్రధాన కారణం సొంత నిధులపై ఎక్కువగా ఆధారపడటమే. కానీ సంప న్నులు ఇలా చేయరు. తమ వ్యాపార సామ్రా జ్యాన్ని విస్తరించుకునేందుకు వారు రుణాలపై ఆధారపడతారు' అని తెలిపారు. ఈ చిట్కాతో సంపన్నులు తమ యాజమాన్య హక్కులు కోల్పోకుండానే వ్యాపారాన్ని సులువుగా విస్తరిస్తున్నారని తెలిపారు.చిన్న, మధ్య శ్రేణి సంస్థల యాజమాన్యం మాత్రం లోన్స్ విషయ ంలో అతి జాగ్రత్త పాటించి చివరకు వ్యాపార విస్తరణలో వెనకబడుతున్నారని అన్నారు. ఆదాయం, వ్యాపారాభివృద్ధి ప్రణాళికలకు అను గుణంగా రుణాలు తీసుకుని ముందడుగు వేస్తే ఎలాంటి ఒత్తిడి లేకుండానే వ్యాపారాన్ని సులువుగా విస్తరించుకోవచ్చని తెలిపారు.'అప్పు అంటే ఇబ్బందుల్లో ఉన్నప్పుడు మాత్రమే ఎంచుకునే మార్గం కాదు. ప్రణాళికాబద్ధంగా తీసుకోవాల్సిన నిర్ణయం. ఒక లక్ష్యంతో తీసుకున్న రుణాలతో కొత్త ఆస్తులను సొంతం చేసుకోవచ్చు. ఆదాయం పెంచుకోవచ్చు. ఎంచుకున్న రంగాల్లో అగ్రగామిగా ఉండొచ్చు. నిధుల లేమి వ్యాపారా భివద్ధికి అడ్డంకి కాకూడదు' అంటూ కీలక వ్యాపార సూత్రాన్ని వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపార వాణిజ్య సంస్థలకు అనేక మార్గాల్లో నిధులు అందు బాటులో ఉన్నాయని తెలిపారు. అవగాహన లేమి, ఆలోచ నల్లో మార్పు లేకపోవడమే వ్యాపారాభివృద్ధికి ప్రధాన అవరోధాలుగా మారాయని వివరించారు.

# ఐఎంఎఫ్ డిప్యూటీ ఎండీ గీతా గోపీనాథ్ పదవికి గుడ్ బాయ్..




అంతర్జాతీయ ద్రవ్య నిధి లో కీలక పదవిలో ఉన్న భారత సంతతికి చెందిన గీతా గోపీనాథ్ తాజాగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆగస్టు చివర్లో డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి గుడ్‌బై చెప్పబోతున్నట్లు తెలిపారు. సంస్థ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథ్ తన పదవి గురించి కీలక ప్రకటన చేశారు. ఈ ఆగస్టు చివరిలో తన పదవిని వీడి, హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా తిరిగి చేరనున్నట్లు సోమవారం ప్రకటించారు. భారత సంతతికి చెందిన అమెరికన్ పౌరురాలైన గీతా, ఐఎంఎఫ్‌లో తన ప్రస్థానాన్ని 2019లో చీఫ్ ఎకనామిస్ట్‌గా ప్రారంభించారు. ఆ స్థానంలో మొదటి మహిళగా చరిత్ర సృష్టించిన ఆమె, 2022 జనవరిలో మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు.

ఐఎంఎఫ్‌లో గీతా గోపీనాథ్ ప్రస్థానం

గీతా గోపీనాథ్ ఐఎంఎఫ్‌లో చేరినప్పటి నుంచి సంస్థకు తన అసాధారణ నైపుణ్యంతో ఎన్నో విజయాలను అందించారు. కోవిడ్ మహమ్మారి, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి ప్రపంచ ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆమె నాయకత్వం ఐఎంఎఫ్‌కు దిశానిర్దేశం చేసింది. ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టలీనా జార్జివా, గీతాను అసాధారణ బౌద్ధిక నాయకురాలని కొనియాడారు. గీతా స్పష్టమైన ఆలోచనలతో, ఉన్నత ప్రమాణాలతో ఐఎంఎఫ్ విశ్లేషణలను నడిపించారు. సంక్లిష్టమైన ఆర్థిక పరిస్థితుల్లో ఆమె పనితీరు అద్భుతమని జార్జివా అన్నారు.

# లో బీపీతో జర జాగ్రత్త..!

## లక్షణాలు ఇవే..



బిజీగా ఉండడం, మారిన జీవనశైలితో అనేక మంది బీఎ బారిన పడుతున్నారు. ఒకరిద్దరు కాదు.. రోజురోజుకు బీపీ బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. ఈ బీపీ రోగుల్లో కొందరికి హై బీపీ, మరికొందరికి లో బీపీ ఉంటుంది. అయితే హై బీపీనే ప్రమాదకరం.. లో బీపీ ప్రమాదకరం కాదనుకుంటే పొరపాటే. లో బీపీ వల్ల కూడా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో లో బీపీ కూడా ప్రాణాంతకంగా మారే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో లో బీపీ లక్షణాలు ఏంటి..? లో బీపీ నివారణకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో ఈ కథనంలో తెలుసుకుందాం..సాధారణంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిలో బీపీ అనేది 120/80 %ఎఎంన్హ% ఉంటుంది. 90/60 %ఎఎంన్హ% లేదా అంతకంటే తక్కువగా ఉన్నప్పుడు దానిని లో బీపీ అంటారని పేర్కొన్నారు. ఈ లో బీపీ అనేది శరీరంలో రక్త ప్రసరణ సరిగ్గా జరగడం లేదని సూచిస్తుంది.ఉన్నట్టుండి తల తిరగడం

నీరసంగా మారడం

అలసట రావడం

వికారం, వాంతులు రావడం

గుండె వేగంగా కొట్టుకోవడం

శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడం

కళ్లు మసకబారి పోవడం

మూత్ర పిండాల సమస్యలు సంభవించడం.. ఈ లక్షణాలు లోబీపీకి సంకేతాలు అని చెప్పొచ్చు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. బీట్ రూట్(బీట్‌రూట్‌లో నైట్రేట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటి కారణంగా రక్తనాలు వ్యాకోచిస్తాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కాబట్టి లో బీపీ ఉన్న వారు బీట్‌రూట్‌ను తీసుకోవడం మంచిది.ఎండు ద్రాక్షలఎండు ద్రాక్షలు అడ్రినల్ గ్రంథుల పనితీరును మెరుగుపరుస్తాయి. దీంతో రక్తపోటు కంట్రోల్‌లో ఉంటుంది. ఎండు ద్రాక్షలను రాత్రంతా నీళ్లల్లో నానబెట్టి, మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీటితోనే కలిపి తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

వెల్లుల్లివంటింట్లో లభ్యమయ్యే వెల్లుల్లి కూడా రక్తపోటును నియంత్రిస్తుంది. లోబీపీ ఉన్న వారు రాత్రి పడుకునే సమయంలో ఒక వెల్లుల్లి రెబ్బ తింటే మంచిది. మృదువైన కండరాల సడలింపునకు వెల్లుల్లి సహాయపడి.. రక్తం సరిగ్గా ప్రసరణ అయ్యేలా చేస్తుంది.

ఉప్పులోబీపీతో బాధపడేవారు ఉప్పును సాధారణ మోతాదులో వాడాలి. ఉప్పు శరీరంలో నీటిని నిల్వ చేసేందుకు సహాయ పడుతుంది. తద్వారా రక్తపోటు సాధారణ స్థాయికి చేరుకుని.. లో బీపీ సమస్య నుంచి బయటపడేస్తుంది. అయితే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మ రసం తాగితే లో బీపీ నుంచి తక్షణ ఉపశమనం పొందొచ్చు.

# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు బొప్పాయి పండును అస్సలు తినకూడదు.. ఎందుకంటే..?



బొప్పాయి పండును తింటే మనకు ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. దీని వల్ల పలు అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. శరీరంలో ఉన్న విష పదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ఇక డెంగీ వచ్చిన వారు ప్లేట్‌లెట్లు కోల్పోతుంటే బొప్పాయి పండు ద్వారా వాటిని కంట్రోల్ చేయవచ్చు. రక్తం కూడా వృద్ధి చెందుతుంది. అయితే బొప్పాయి పండును తినేవారు మాత్రంకొన్ని సూచనలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే పండు తినడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు. గర్భిణీలు బొప్పాయి పండును ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు. ఎందుకంటే ఇందులో ఉండే పలు రసాయనాలు నేరుగా గర్భాశయంపై ప్రభావం చూపుతాయి. దీంతో అబార్షన్ జరిగేందుకు అవకాశం ఉంటుంది. కనుక బొప్పాయి



పండునుగర్భిణీలు..

మనం తిన్న ఆహారాన్ని నోటి నుంచి జీర్ణాశయానికి అన్నవాహిక చేరవేస్తుంది. అయితే బొప్పాయి పండు వల్ల కొందరిలో ఈ అన్నవాహిక దెబ్బ తినవచ్చు. అంతేకాకుండా ఈ పండును బాగా తింటే ఎవరికైనా అన్న వాహికకు ఎఫెక్ట్ అవుతుంది. కనుక ఎప్పుడు ఈ పండును తిన్నా ఒక కప్పుకు మించరాదు. గర్భిణీలే కాదు, పాలిచ్చే తల్లులు కూడా బొప్పాయి పండును తినరాదు. తింటే వారు ఇచ్చే పాలతో పలు రసాయనాలు బిడ్డ శరీరంలోకి వెళ్తాయి. దీంతో అవి శిశువులకు లోపాలను కలిగిస్తాయి. అనంతరం అవి అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయి. కనుక

పాలిచ్చే తల్లులు కూడా బొప్పాయి పండును తినరాదు. బొప్పాయి పండు కొందరికి పడదు. అలర్జీని కలిగిస్తుంది. కనుక ఎవరు ఈ పండును తిన్నా ముందుగా ఒక చిన్న ముక్క తిని ఫరవాలేదు అనుకుంటేనే తినడం ఉత్తమం.

లో బ్లడ్ షుగర్ ఉంటే..


బీపీ సమస్యతో బాధపడేవారు, బీపీ ట్యాబ్లెట్లు వేసుకునే వారు బొప్పాయి పండును తినరాదు. తింటే సమస్య తీవ్రతరమవుతుంది. లో బ్లడ్ షుగర్ సమస్యతో బాధపడేవారు బొప్పాయి తినరాదు. తింటే రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు ఇంకా పడిపోతాయి. కనుక వారు తినరాదు. బొప్పాయి పండును తినే పురుషులు వాటి విత్తనాలను తినకుండా, అవి లోపలికి పోకుండా జాగ్రత్త పడాలి. ఎందుకంటే అవి పురుషుల్లో వీర్యాన్ని నాశనం చేస్తాయి. ఇక బొప్పాయి పండును ఎవరైనా చాలా తక్కువగా తినాలి. రోజూ తినవచ్చు కానీ ఒక కప్పు మించకూడదు. మించితే శరీరంలో బెంజైల్ ఇసోథయోసయనేట్ అనే విష పదార్థం పేరుకుపోయి దాంతో తీవ్ర అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చు.

ఒక్కోసారి ప్రాణాపాయం కూడా కలుగుతుంది.

ఎప్పుడు తినాలి..?

బొప్పాయి పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. కానీ ఆయా అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పండ్లను తినకూడదు. కొందరికి బొప్పాయి పండ్లు పడవు. అలర్జీలను కలిగిస్తాయి. కనుక ఫుడ్ అలర్జీ ఉన్నవారు కూడా ఈ పండ్లను తినకపోవడమే మంచిది. బొప్పాయి పండ్లను రోజుకు ఒక కప్పు మోతాదులో తినాల్సి ఉంటుంది. ఈ పండ్లను ఉదయం బ్రేక్ ఫాస్ట్ తరువాత ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. లేదా మధ్యాహ్నం భోజనం అనంతరం ఒక గంట విరామం ఇచ్చి తినవచ్చు. బొప్పాయి పండ్లలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఈ సీజన్‌లో ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. కానీ ఈ పండ్లను తినే వారు జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది.

# పెద్ది మూవీ కోసం విలేజ్ సెట్





'ఉప్పెన'తో సెన్సేషనల్ డెబ్యూ ఇచ్చిన బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో రామ్‌చరణ్‌తో పెద్ది మూవీ తెరకెక్కుతోంది. కథకు ప్రధానమైన సన్నివేశాలు విజయనగరం నేపథ్యంలో చిత్రీకరించాల్సి ఉంది. అయితే అక్కడి వాతావరణం షూటింగ్‌కు అనుకూలంగా లేకపోవడంతో, ఆ సీన్లను హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సెట్ వేసి తీయాలని చిత్రబృందం నిర్ణయించింది. ఈ సెట్ కోసం ఏకంగా రూ. 5 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు- సమాచారం. ఈ సినిమా రూరల్ స్పోర్ట్స్ డ్రామా కాగా, ఇందులో రామ్ చరణ్ ఒక క్రికెటర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన చిన్న గ్లింప్స్‌కి అభిమానుల నుంచి భారీ స్పందన వచ్చింది. కథ, లుక్ విభిన్నంగా ఉండనుందని తెలుస్తుంది. వచ్చే ఏడాదిలో ఈ మూవీ రిలీజ్ కానుంది. చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ట్యూన్స్ రెడీ అయ్యాయని సమాచారం. మాస్ నేపథ్యంలో సాగే కథకు రెహమాన్ ఇచ్చే మ్యూజిక్ ఎంతగా ఎలివేట్ చేస్తుందో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ- జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. దేవరతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చిన ఆమె, వెంటనే రామ్ చరణ్ సరసన ఛాన్స్ కొట్టేసింది. ఇక 'పెద్ది' కోసం రామ్ చరణ్ బాడీ ట్రాన్స్ఫర్మేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు.. ఇటీ-వల ఆయన జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఉస్తాద్ భగత్ సింగ్‌లో మరో హీరోయిన్

## శ్రీలీలకు తోడుగా రాశీఖన్నా చేరిక

పవన్ కల్యాణ్ ,హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా అప్‌డేట్స్ కోసం పవన్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి ఈ టీమ్ ఓ అప్‌డేట్‌ను అందించింది. ఇందులో శ్రీలీలతో పాటు మరో కథానాయిక కూడా ఉన్నట్లు- తెలుపుతూ పోస్టర్‌ను పంచుకుంది. ఉస్తాద్ భగత్‌సింగ్'లో నటి రాశీఖన్నా భాగమైనట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడీ విషయాన్నే దర్శక నిర్మాతలు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో ఆమె 'శ్లోక' పాత్రలో కనిపించనున్నట్లు వెల్లడించారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెస్తుందన్నారు. ప్రస్తుతం ఆమె షూటింగ్‌లో పాల్గొంటున్నట్లు- చెప్పారు. ఇప్పటికే ఈ సినిమాలో శ్రీలీల భాగమవగా ఇప్పుడు రాశీ కూడా ఇందులో నటిస్తుండడం మరింత ఆసక్తిగా మారింది.

గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇకపోతే పవన్ నటించిన 'హరి హర వీరమల్లు' జులై 24న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్ లుక్‌కు అందరూ ఫిదా అయ్యారు. దీనిపై ఓ అభిమాని పోస్ట్ పెట్టగా.. దానికి హరీశ్ శంకర్ సరదాగా రిప్లై ఇచ్చారు. పవన్ ఉస్తాద్ లుక్ అదిరిపోయింది. ఓ అభిమానిగా హరీశ్ శంకర్ ఆయన్ని అద్భుతంగా చూపించనున్నారని అర్థమవుతోందని పోస్ట్ పెట్టారు. దీనికి దర్శకుడు రిప్లై ఇస్తూ.. 'తరతరాలుగా.. నరనరాల్లో ఆయనపై అభిమానం ఉప్పొంగుతోంది' అని అన్నారు.







# కోపాన్ని వదిలేయమన్న రజనీ: మోహన్ బాబు

రజనీకాంత్ తనకు బెస్ట్ ఫ్రెండ్ అని నటుడు మోహన్‌బాబు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన రజనీకాంత్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా తమ మధ్య అనుబంధం ఉందని తెలిపారు. రజనీకాంత్ గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి. మా ఇద్దరి మధ్య 50 ఏళ్లకు పైగా అనుబంధం ఉంది.

నేను అతడిని 'ఏయ్ బ్లడీ తలైవా' అని ముద్దుగా పిలుస్తాను. మా మధ్య అంత చనువు ఉంది. 50 ఏళ్ల క్రితం మా వద్ద ఏమీ లేనప్పుడు నటులుగా పరిచయం కాకముందు మద్రాసు ప్లాట్‌ఫామ్‌పై మొదటిసారి కలుసుకున్నాం. అప్పటినుంచి మా బంధం కొనసాగుతోంది. రోజులో కనీసం 3, 4 సార్లైనా మెసేజ్ చేసుకుంటాం. ఇటీవల కలిసినప్పుడు అతడు ఒకమాట చెప్పాడు. 'నాకు గతంలో ఎంత కోపం ఉండేదో నీకు తెలుసు. నేను తర్వాత కాలంలో దాన్ని వదిలేశాను. నువ్వెందుకు వదల్లేకపోతున్నావు. పుస్తకాలు చదవడం కాదు.. అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని కోపాన్ని వదిలెయ్' అని సలహా ఇచ్చాడు' అని మోహన్‌బాబు గుర్తుచేసుకున్నారు. రజనీ హైదరాబాద్ వచ్చిన ప్రతిసారీ మోహన్‌బాబుని కలుస్తుంటారు. ఈవిషయాన్ని సందర్భం వచ్చినప్పుడల్లా ఇద్దరూ వెల్లడిస్తూనే ఉంటారు.



# హరిహరవీరమల్లు హీరోలు ఆ ఇద్దరే

మనసు విప్పిన దర్శకుడు క్రిష్

ఇద్దరు లెజెండ్స్ వల్లే 'హరి హర వీరమల్లు' సాధ్యమైందని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నార . ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మొదట క్రిష్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఆయన స్థానంలో జ్యోతికృష్ణ దీన్ని పూర్తి చేశారు. తాజాగా దీనిపై క్రిష్ మౌనం వీడారు. మరో రెండు రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టారు. ఇప్పుడు ఈ వీరమల్లు ప్రపంచంలోకి అడుగుపెడుతున్నాడు. నిశ్శబ్దంగా కాకుండా ఓ గొప్ప ఆశయంతో చరిత్రను ప్రజల ముందుకు తీసుకురానున్నాడు.

ఈ చిత్రం ఇద్దరి లెజెండ్స్ వల్లే సాధ్యమైంది. వారు సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ ఎందరికో స్ఫూర్తి. వారిలో ఒకరు పవన్ కల్యాణ్..మరొకరు నిర్మాత ఎఎం రత్నం అని అన్నారు. అసాధారణ శక్తికి రూపం వస్తే అది పవన్ అవుతుంది. ఆయన నిత్యం రగిలే అగ్నికణం. ఎందరికో ఆదర్శం. 'హరి హర వీరమల్లు'కు ప్రాణం పోసింది ఆయనే.

# ఎన్టీఆర్ కోసం కథం సిద్ధం చేస్తున్న బాబీ



టాలీవుడ్ యంగ్ దర్శకుడు బాబీ బ్యాక్ టు బ్యాక్ హిట్స్‌తో స్టార్ దర్శకుడిగా మారుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో నందమూరి బాలకృష్ణతో డాకు మహారాజ్ ను డైరెక్ట్ చేసిన బాబీ సూపర్ హిట్ అందుకున్నాడు. ముఖ్యంగా బాబీ గత సినిమాల కంటే డాకు మహారాజ్ ను టెక్నీకల్ గా, విజువల్ గా అద్భుతంగా తెరకెక్కించాడనే పేరు తెచుకున్నాడు. అటు చిరుకు వాల్తేర్ వీరయ్య, ఇటు బాలయ్యకు డాకు మహారాజ్ తో సీనియర్ హీరోలను బాబీ బాగా హ్యాండిల్ చేయగలడు అని నిరూపించాడు. డాకు మహారాజ్ వచ్చి దాదాపు ఆరు నెలలు దాటుతోంది. చిరుతో మరో సినిమా చేయబోతున్నాడు అని ఆ మధ్య టాక్ వినిపించింది. కానీ చిరు ఇతర సినిమాలతో బిజీగా ఉన్నాడు. అలాగే బాలయ్యతో కూడా మరో సినిమా చేయబోతున్నాడని కూడా టాక్ కూడా ఉంది. గోపీచంద్ మలినేనితో బాలయ్య చేయబోతున్న సినిమా తర్వాత బాబీ సినిమా ఉండే ఛాన్స్ ఉంది. అయితే ఇప్పుడు మరొక న్యూస్ టాలీవుడ్‌లో హాల్ చల్ చేస్తోంది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం దర్శకుడు ఓ కథ రెడీ చేస్తున్నాడట. ఈ సినిమా పూర్తిగా అవుట్ అండ్ అవుట్ హై యాక్షన్ గా ఉండబోతుందట. డాకు మహారాజ్ లోని యాక్షన్ ఎపిసోడ్స్ కు విశేషమైన ఆదరణ లభించింది.